# 5

# భార్య భర్తల మధ్య సమస్యలు

## (1 కొరింథీయులకు 7:1-16)

ఒక స్త్రీ పురుషుడు వివాహము చేసికొనినప్పుడు వారు “తరువాత జీవితాన్నీ సుఖముగా గడపాలనుకుంటారు” ఏది ఏమైనప్పటికి ఏవిధముగానైతే వర్షము తరువాతనే ప్రతి ఇంద్రధనస్సు రావడము ఖచ్చితమై ఉన్నదో అలాగే ప్రతి వివాహములో భార్యభర్తల మధ్య వివాదము తప్పక తలెత్తును. భూమిపై సాధ్యమైనంతవరకు భార్యాభర్తల మధ్య సంబంధమనేది భూమిపై అత్యంత ఉన్నతమైన సంబంధము. ఇద్దరి మధ్య త్వరగా లేదా కొద్ది రొజులు తరువాతనైనా వివాదములు తప్పక తలెత్తుననే హామీను ఇస్తుంది. ఇద్దరు వ్యక్తులు కలిసి జీవిస్తున్నప్పుడు సహజముగానే వారి మధ్య అతి పదునైన వ్యత్యాసాలు కనుగొనబడతాయి. వివాదాలు పెద్దవై అది విడాకులకు దారి తీయును. వివాదాలు తలెత్తినప్పటికి కలిసి జీవిస్తూ నిలిచియున్నప్పుడు వారు భారముగా ఒక్కరితో ఒకరు అసంతోషముగా జీవిస్తారు.

దేవుడు విడాకులను అసహ్యించుకొనుచున్నాడు (మలాకీ 2:16; మత్తయి 19:3–9). అది పూర్తిగా చెడ్డది. విడాకులు అనేది దేవుని సంకల్పమునకు వ్యతిరేకమైనది మరియు విడాకులు పొందినవారి విషయములో, వారి పిల్లల విషయములో, మరియు వారి యొక్క కుటుంబము వంశముల విషయములో చాలా కఠినమైనదిగా కష్టముగా భారముగా ఉండును, అంతేగాక అది సమాజానికి నష్టము చేకూర్చును. కొన్ని సార్లు వివాహ బంధములో ఇతరుల ద్వారా వచ్చు నిందనుండి పురుషుడిని గాని స్త్రీనిగాని రక్షించుటకు విడాకులనేవి లేదా విడిపోవుట అనేది అనివార్యము అయియుండవచ్చు. అటువంటప్పుడు కూడా విడాకులనేవి రెండు చెడ్డ వాటికంటే తక్కువైనవిగా ఎంచబడింది.

కాబట్టి తమ భాగస్వామితో వివాహములో ఎలా కలిసియుండాలో నిర్ణయించుకొనుటకైన ఆలోచనను క్రైస్తవులు తప్పక మొదలు పెట్టవలెను (మత్తయి 19:6 చూడుము). క్రైస్తవులకు విడాకులనేది వారిముందున్న అవకాశము కాకుండని యెడల వారి కున్నా ఇతర మార్గామేమిటి?

### విభేదాలను నివారించుటకు ప్రయత్నము చేయుము

వివాహములో భార్యభర్తల మధ్య విభేదాలు తలెత్తకుండా చేయుటకైన గొప్ప పరిష్కారమేమనగా అట్టిది తలెత్తకుండానే చూసుకొనుట. అటువంటిది సాధ్యము కాకుండినప్పుడు, కొన్ని ప్రాథమిక మార్గదర్శకత్వములనేవి ఉపయోగపడవచ్చు.

(1) *యోగ్యమైన వానిని వివాహము చేసుకొనుము.* క్రైస్తవుడైన వాడు విశ్వాసియైన మరో క్రైస్తవుని (ఆమెను లేదా అతనిని చేయమని దేవుడు చెప్పిన వాటిని చేయుటకు ప్రయత్నము చేసేవానిని) మాత్రమే వివాహము చేసుకొనవలెను. అంతే కాక నీవు జీవించగల అనుకూలమైన వారితో వివాహము చేసుకొనుట అనేది చాలా ఆవశ్యకమైనది. వివాహమునకు తరువాత ఒక వ్యక్తి యొక్క ప్రవర్తన ఎలా ఉంటుందో ముందుగానే అనగా వివాహమునకు

ముందే గుర్తించుట కష్టము, ఏది ఏమైనప్పటికి ఎవరినైనా ఎక్కువ కాలము చూసినట్లైతే వివాహము తరువాత అతడు లేదా ఆమె ఎలాంటి వాడైయుంటాడో అని అవగాహనను పొందవచ్చును.

(2) *యోగ్యమైన వ్యక్తిగా ఉండుటకు ప్రయత్నించండి.* నీవు క్రైస్తవుడైయుండి, ఆత్మీయముగా ఎదుగుటకు ప్రయత్నించుచున్నట్టయితే, నీవు స్వార్ధములేనివాడివైయుండి, దయగలిగి, క్షమాగుణమును కలిగియుండి ఒకరినొకరు భరించుకొను వాడైయుందువు (1 కొరింథీయులకు 13:5; ఎఫెసీయులకు 4:32; కొలొస్సయులకు 3:13) – క్రైస్తవులు కలిగియుండవలసిన సద్గుణమును పేర్కొనుము. యిద్దరూ క్రైస్తవులుగా ఉండుటకు తమ సామర్థ్యం కొలది ప్రయత్నించచన యెడల వారి మధ్య ఉన్న విభేదాలు కొద్దివగును.

(3) *మీ గృహమును – క్రీస్తు కేంద్రమైన గృహముగా ఉండవలెను.* గృహమనేది క్రీస్తును గౌరవించునదియు, ఘనపరచునదైయుండవలెను. కుటుంబముగా చేరి బైబిల్ చదువుతూ, ప్రార్థన చేసుకొంటు ఉండవలెను. కుటుంబముగా ఆరాధనకు వెళ్లండి; కలసి మేలు చేయండి. ఈ ప్రాముఖ్యమైన వాటిని అనుగుణముగా జీవించగలిగినట్టయితే మీ కుటుంబము సురక్షితముగా, యుద్ధభూమిగా కాక, ప్రేమతో[1] నిండిన పరలోకమును పోలియుండును.

## విభేదములను క్రైస్తవ విధానములో పరిష్కరించుటకు ప్రయత్నించండి

ఎందుకు మంచి వివాహ బంధాలు కలిగినవారి మధ్య కూడా వివాదాలు తలెత్తుతుంటాయి? దానికి గల అనేక కారణాలలో ఈ క్రింది కొన్ని కారణాలు కలవు:

(1) *వ్యక్తిత్వంలో వ్యత్యాసం* – ఒక ఆశావాది ఒక నిరాశవాదిని వివాహము చేసుకొని ఉండవచ్చును. బాగా ఖర్చుపెట్టువాడు పొదుపరిని పెళ్ళాడియుండవచ్చు.

(2) *ప్రాథమిక లింగ భేదాలు* – స్త్రీ పురుషులు, స్వాభావికముగా వారి వారి స్వభావాలలో భిన్నత్వమును కలిగియుందురు; బహుశా కొన్ని విభేదాలు యిట్టి భిన్నత్వం యొక్క ఫలితమై యుండవచ్చు.

(3) *అభిప్రాయ బేధాలు* – కొన్ని ప్రత్యేక పరిస్థితిలలో కొన్నింటిని ఎలా జరిగించాలి అనేవాటిని గూర్చి చివరకు నమ్మకమైన క్రైస్తవులు కూడా ఒకరితో ఒకరు విభేదించవచ్చు.

(4) మానవ బలహీనత: మనము స్వార్ధములేని వారమై విధేయులమైయుండవలసినప్పటికి, కొన్ని సార్లు స్వార్థపరులమై, అతిశయిస్తుంటాము. అటువంటిది జరిగినప్పుడు వచ్చే ఫలితము భార్యభర్తల మధ్య విభేధము.

విభేదాలను పరిష్కరించుటకై మనమేమి చేయాలి?

ఈ క్రింద కొన్ని సూచనలు ఇవ్వబడినాయి:

1. ప్రార్థనలో దేవునిని చేరుకొని, ఆయన వాక్యమునుండి జ్ఞానమును వెదకవలెను.
2. సమస్యలయొక్క ప్రాముఖ్యతను వెలకట్టండి లేదా మూల్యాంకనము చేయండి.
3. మిమ్ములను మరియు విభేదములో మీ పాత్రను పరిశీలించుకొనండి.
4. సమస్యను పరిష్కరించుటకు ఎన్నడు విడిచిపెట్టరాదు.
5. శ్రద్ధగా సంభాషించవలెను.

6. శ్రద్ధగా ఆలకించవలెను.
7. ఇరువురికి అంగీకారయోగ్యమైన పరిష్కారమునకై వెదుకుడి.
8. క్రైస్తవులైన వారు ఒకరికొకరు లోబడి యుండవలసిన వారై యున్నారని గుర్తుంచుకొండి (ఎఫెసీయులకు 5:21; KJV).
9. అవసరమైతే, పరిస్థితులను అంగీకరించుట నేర్చుకొనవలెను.

భర్త "గృహనికి యాజమానిగా" తన హక్కును చూచించాలనుకొనుట అంత ఉపయోగకరమైనది కాదు. భర్త భార్యకు శిరస్సైయున్నాడనియు, ఆమె అతనికి లోబడవలెనని బైబిల్ చెప్పుచున్నది (ఎఫెసీయులకు 5:22-24 వచనాలు), క్రీస్తు సంఘమును ప్రేమించినట్టు భర్త భార్యను ప్రేమించవలెనని కూడ భోదిస్తున్నది (ఎఫెసీయులకు 5:25; వచనం 28 చూడు). వివాదము తలెత్తినప్పుడు భార్యభర్తలు ఒక భాగస్వాములు - కేవలం ఒకరికొకరు "సమానమైన" వారనే, భావముతో మాత్రమే కాక క్రైస్తవులైన భాగస్వాములవలె అట్టి సమస్యను సమీపించవలెను.

**ముగింపు**

యేసు క్రీస్తును విడాకులను గూర్చి అడిగినప్పుడు, ఆయన "దేవుడు జతపరచినవారిని మనుష్యుడు విడదీయరాదని" (మత్తయి 19:6; RSV) సమాధానము చెప్పెను. మనము వివాహమును అనగా భార్యా భర్తలు కలిసియుండట యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేక పరచి నొక్కి చెప్పవలెను. మనలో ఉన్నవారందు వివాహమును స్థిరముగా భార్యా భర్తలను కలిపియుంచడానికే వారు చేయవలసినదంతా తప్పక చేయవలెను. ఇంకా వివాహము చేసుకోనివారు వారు జీవితమంతయు కలసి జీవించడానికి అనుకూలమైన వ్యక్తిని ఎంచుకొనవలెను. మనం చేయువాటన్నింటిలోను చెప్పు వాటన్నింటిలోను; మన లక్ష్యము దేవునికి మహిమ ఘనత తెచ్చుటయే అయినట్లు వివాహములో కూడా మన లక్ష్యము కూడా దేవునిని మహిమ పరచుటయై యుండవలెను.